ప్రమాదకరంగా తరగతి గదులు

- కూల్చేసేందుకు రాని అనుమతులు
- సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన సర్పంచులు
- భయాందోళనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



పెద్దంపేట పాఠశాలలో శిథిలావస్థలో తరగతి గదులు



కుందనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. తరగతి గదుల కూల్చివేతకు ముహూర్తం కుదరడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన గదుల పరిసరాల్లోనే విద్యార్థులు ఆడుకోవడం, తిరుగుతుండడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇదే విషయమై ఇటీవల మండల సర్వసభ్య సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండల పరిధిలోని కుందనపల్లి, పెద్దంపేట, ఎగ్లాస్‌పూర్, రాయదండి, పాట్యాల గ్రామాలతో పాటు పట్టణ పరిధిలో ఏడాది క్రితం వరకు కొనసాగిన మండల పరిషత్ భవనం కూల్చి వేసేందుకు సిద్ధం ఉన్నాయి. కానీ ఏళ్లకు ఏళ్లు గడుస్తున్నప్పటికీ శిథిలావస్థకు చేరిన భవనాలను సత్వరమే కూల్చి వేసేందుకు అనుమతులివ్వాలని సర్పంచులు కోరారు. దీనిపై సంబంధిత అధికారులు త్వరగా స్పందించి ఏలాంటి ప్రాణనష్టం జరగకముందే గదులను కూల్చి వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయం



ఇటీవల భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరిన గదులు వరద నీటికి తడిసి ముద్దయి ఉండడం, అందులో నుంచే పిచ్చి మొక్కలు పెరగడంతో గోడలు పగుళ్లు బారి కూలిపోయే దశకు చేరాయి. విద్యార్థులు అటు వైపుగా రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది.

– మేర్గు భాగ్యమ్మ, సర్పంచ్, పెద్దంపేట

అనుమతుల పేరుతో జాప్యం చేయడం సరికాదు



ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న గదిని కూల్చివేస్తే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఇదే విషయమై పలుమార్లు మండల సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చినా స్పందన లేదు. అనుమతుల పేరుతో కూల్చివేతలు జాప్యం చేయడం సరికాదు. ప్రమాదం వాటిల్లకముందే అధికారులు శిథిలాలను తొలగించాలి.

– ధర్మాజి కృష్ణ, రాయదండి సర్పంచ్

ఉన్నతాధికారులకు నివేదించాం



మండలంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల భవనాల వివరాలతో కూడిన నివేదికను జిల్లా విద్యాశాఖ, పంచాయతీరాజ్‌శాఖ అధికారులకు పంపించాం. భవన సామర్థ్యం పరిశీలించి కూల్చివేయడమా, పునరుద్ధరించడమా అనే నిర్ణయం అధికారులు తీసుకోవాల్సి ఉంటుంది. గదులను కూల్చివేసే నిర్ణయం మేము తీసుకోలేము.

– దాసరి లక్ష్మి, మండల విద్యాధికారి

క్లుప్తంగా

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



అభివాదం చేస్తున్న నాయకులు

ఓదెల:పెద్దపల్లిలో మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గూడెం, జీలకుంట గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలందరూ ఐకమత్యంగా ఉండి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకదేవి, పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, రైతుసమన్వయసమితి మండల చైర్మన్ కావటి రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పరుగు పందెం పోటీలకు స్పందన



అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

సుల్తానాబాద్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం పరుగు పందెం పోటీలకు స్పందన లభించిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తూముల మనోహర్ రావు, కార్యదర్శి కొమ్ము గట్టయ్య తెలిపారు. 20 ఏళ్ల లోపు విద్యార్థులు పాల్గొనగా గెలుపొందిన వారిని రాష్ట్ర పోటీలకు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. 100, 200,400,800, 1500 పైన్ కిలోమీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుంది



మాట్లాడుతున్న పాస్టర్ ప్రభాకర్

మంథని: బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందని పాస్టర్ వల్లూరి ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఏసుక్రీస్తు పునరుత్థానం గురించి వివరించారు. ఏసుక్రీస్తును సిలువ వేసిన తర్వాత మూడో రోజు ఆదివారం సమాధిలో నుంచి లేవడం చారిత్మక ఘట్టమన్నారు. ప్రతీ రోజు బైబిల్ చదవడం వల్ల సమాజంలో మనం ఎలా బతకాలో నేర్పిస్తుందన్నారు. కార్యక్రమంలో పాస్టర్ వాసాల జాన్, సంఘ పెద్దలు అంకరి కుమార్, జోసఫ్, రణవీర్, ప్రసాద్ రమేశ్, సదానందం, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

బోర్‌వెల్ ప్రారంభం



బోర్‌వెల్ ప్రారంభించిన రఘువీర్‌సింగ్

జూలపల్లి: మండల కేంద్రంలోని చర్చి వద్ద భక్తులకు తాగునీటి కోసం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ రూ.70,000 తో ఆదివారం నూతన బోర్‌వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ నిధులతో బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఇసాక్, పాలగాని సతీశ్, ఇలియాస్ అంకూస్, పెద్ది భరత్, మేర శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయండి

మంథని: కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. ఆదివారం మంథనిలో ముగ్గురు మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద మహనీయుల విగ్రహాలు నెలకొల్పాలన్నారు. మారుమూల గ్రామాల్లో మర్రిచెట్లు నాటాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, నాయకులు సత్యప్రకాశ్, పోచయ్య, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, బూడిద తిరుపతి, బోగె చంద్రశేఖర్, మారుతిరావు, లక్ష్మణ్, ఉన్నారు.

కార్యకర్తలే బీఆర్‌ఎస్‌కు బలగం

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- గంగానగర్‌లో ఆత్మీయ సమ్మేళనం



ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు నాగలి బహూకరిస్తున్న నాయకులు

గోదావరిఖని: కార్యకర్తలే పార్టీకి బలం, బలగమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక గంగానగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. 60 లక్షల సభ్యత్వంతో పార్టీ రాష్ట్రంలో బలంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈప్రాంతం పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా మారిందన్నారు. సంక్షేమ పథకాల్లో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే చందర్‌ను సత్కరించి, నాగలి, చేపలు పట్టే తోపెలను బహూకరించారు. సమావేశంలో నాయకులు రాకేశ్, మూల విజయారెడ్డి, దాతు శ్రీనివాస్, వేగోలపు రమాదేవి, కలువల శిరీష, జనగామ కవితసరోజినీ, చెరుకు బుచ్చిరెడ్డి, పీటీస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ప్రమాదవశాత్తు మృతి చెందిన 8వ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్త సూత్రాల కళావతి కుటుంబానికి రూ.2 లక్షల చెక్కు మంజూరు కాగా, ఎమ్మెల్యే చందర్, జిల్లా పార్టీ ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మృతురాలి భర్తకు అందజేశారు.

మైనార్టీల అభ్యున్నతికి సీఎం పెద్దపీట

రామగుండం: ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని దీనిలో భాగంగానే వారికి ప్రత్యేకంగా మసీదులు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం పాట్యాలలో మసీదు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దుర్గం విజయ, జెడ్పీటీసీ ఆముల నారాయణ, సర్పంచ్‌ఎదులాపురం నీరజ, ఎంపీటీసీ మస్కం శ్రీనివాస్, కో– ఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

'దసరా' దర్శకుడికి సన్మానం



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న నాయకులు

రామగిరి: ఇటీవల విడుదలై విజయవంతంగా నడుస్తున్న దసరా సినిమా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలను ఆదివారం పలువురు నాయకులు సన్మానించారు. రామగిరి మండలం సెంటినరీకాలనీకి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఓదెల చంద్రయ్య, తార దంపతుల కుమారుడు శ్రీకాంత్ దసరా సినిమాకు దర్శకుడిగా వ్యవహరించి సక్సెస్ కావడంతో సెంటినరీకాలనీలోని శ్రీకాంత్ ఇంటిలో ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ భవిష్యత్‌లో మరిన్ని సినిమాలకు దర్శకత్వం వహించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు నూనె రాజేశం, బత్తుల శంకర్, రవీందర్ రెడ్డి, కళాధర్ రెడ్డి, కొలిపాక సారయ్య, కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన సీపీఎం నాయకులు



హైదరాబాద్ తరలుతున్న నాయకులు

గోదావరిఖని: హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన సీపీఐ, సీపీఎం పార్టీల రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశానికి గోదావరిఖని నుంచి పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, జ్యోతి, లావణ్య, గణేష్, కొమురయ్య, రవీందర్, ఎన్.శంకర్, నాగమణి, సమ్మక్క, రమణ, ఫైముద, ఓదెలు, లింగయ్య, తదితరులు తరలివెళ్లారు.

సన్మానం

సుల్తానాబాద్: మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ నియమితులైన టి. రాజ్ కుమార్‌ను ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్, కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. బీసీల అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు విద్యార్థి, యువజన సమస్యలు పరిష్కరించేందుకు ముందు నిలవాలని సూచించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణన్న తదితరులు ఉన్నారు.

కాలువ పూడికతీత పనులకు నిధులు మంజూరు



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని ఎల్–6 కెనాల్ రామగిరి మండలం రాజాపూర్ నుంచి మంథని వరకు పూడిక తీత పనులకు సింగరేణి సంస్థ సీఎస్సార్ నిధుల నుంచి రూ. 11.25 లక్షలు మంజూరైనట్లు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని అయ్యగారు చెరువు, గోదావరి రోడ్డుకు ఇరువైపులా తొలగించిన తుమ్మ పొదలను పరిశీలించి మాట్లాడారు. సింగరేణి సంస్థ వల్ల కాలువలో షీల్డ్ చేరి నీరు చేరక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగరేణి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు రాజాపూర్ నుంచి కన్నాల, నాగారం, గుంజపడుగు, పోతారం, విలోచవరం, మంథని వరకు పనుల కోసం నిధులు మంజూరు చేశారన్నారు. సింగరేణి అధికారులు పనులు పూర్తి చేయాలని కోరారు.

సమాచారం

నేడు హుండీ ఆదాయం లెక్కింపు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ లక్ష్మీనరసింహస్వామి జాతర హుండీ లెక్కింపును సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో సదయ్య తెలిపారు. బ్రహ్మోత్సవాలు,జాతరలో స్వామి వారికి భక్తులు సమర్పించి కానుకల హుండీని లెక్కించనున్నట్లు ఈవో సదయ్య తెలిపారు.

రేపు వారసంత బహిరంగ వేలం

రామగిరి: మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీ వారసంతకు ఈనెల 11న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ అల్లం పద్మ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10–30గంటలకు 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను వారసంతకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన వారు నిబంధనల ప్రకారం వేలం పాటలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

30న టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణం

సుల్తానాబాద్: ఈనెల 30 న టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే కల్యాణానికి అత్యధిక మంది తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

అనాథలకు సాయం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: అనాథ పిల్లలకు సాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కార్పొరేటర్ బాదే అంజలిదేవీ కోరారు. అల్లూరులో మీ సేవ సెంటర్ నిర్వాహకుడు ఆరె శివకుమార్– సౌజన్య దంపతుల కుమారుడు నవతేజ్ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం గోదావరిఖనిలోని అమ్మ పరివార్ అనాథ ఆశ్రమంలో పిల్లల మధ్య జరుపుకున్నారు. వారికి స్వీట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ వయాజ్, నాయకులు భూమయ్య, పోతుల రాయమల్లు, సంపత్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



పోచమ్మ బోనాల ఉత్సవాల్లో విజయరమణారావు

జూలపల్లి: మండలంలోని నాగులపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల్లో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గోశిక రామచంద్రం, కందుకూరి అంజయ్య, రాగల రవి, అమిరిశెట్టి రాజిరెడ్డి, రాగల సంజీవ్ పాల్గొన్నారు.

వెన్నంపల్లిలో..

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుల్లతో శివసత్తుల పూనకాలతో, మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. ఏగోలపు కుమార్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ సదయ్య గౌడ్ భక్తులకు తాగునీటి సౌకర్యం కలిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జట్టి దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.

శ్రీభూనీల సమేత మానేటి రంగనాయక తెప్పోత్సవం



స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

సుల్తానాబాద్ రూరల్: శ్రీ మానేటి రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పదో రోజు తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. తెప్పోత్సవంలో హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సహితుడై స్వామి వారు మానేటి నది జలాల్లో విహరించారు. తెప్పోత్సవంలోయాజ్ఞికులు గోవర్ధనగిరి జగన్నాథ ఆచార్యులు, వేణు మాధవాచార్యులు , ఆలయ అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజ్ కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.'జన మండలి ఆధ్వర్యంలో భక్తుల భజన కార్యక్రమం జరిగింది. కార్యక్రంలో నీరుకుల్ల సర్పంచ్ విజేందర్, మాజీ ఉపసర్పంచ్ అడ్డగుంట రవీందర్, ఆలయ కమిటీ సత్యనారాయణ, ధర్మారెడ్డి మహేందర్ రెడ్డి, దామోదర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ వేడుకలను త్వరలోనే నిర్ణయించామని రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి అంబేడ్కర్ విగ్రహాలను స్థాపించేందుకు కులమతాల కతీతంగా ముందుకు రావాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య కోరారు. ఈ మేరకు ఆదివారం అంతర్గాంలో మాట్లాడారు. మండల కేంద్రంలో నెలరోజుల్లోగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేయనున్నామని ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు అంబేడ్కర్ యువజన సంఘం పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు అధిక సంఖ్యలో దళిత బహుజనులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంకూరి మధు, అంతర్గాం మండల అధ్యక్షుడు ఇండిబిల్లి రవీందర్, మైస రాజేశ్, కాంపల్లి సతీశ్, చిరంజీవి, మోహన్ రావు, శోభన్ బాబు, కిశోర్, విజయ్, రామకష్ణ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణకు పాటుపడాలి

రామగుండం: ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ కోసం పాటుపడాలని రాష్ట్ర అధ్యక్షుడు మారేడు మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు భూషిపాక సంతోష్ మహారాజ్‌తోపాటు ఇతర సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని స్థితిగతులు, పరిస్థితులు, కమిటీ బలోపేతం, జిల్లాలోని బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి గడపగడపకు సంస్థను చేరవేసి బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి హైదరాబాద్ నగర అధ్యక్షుడు దొంతమల్ల రాంబాబు, పెద్దపెల్లి జిల్లా నాయకులు, మాచర్ల అశోక్, ఇంజంపల్లి శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు

రామగిరి: మండలంలోని బుదవారంపేటలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంథని సురేశ్, రాష్ట్ర కార్యదర్శి నరేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల గణపతి, నాయకులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు పెనుగొండ ప్రణయ్ పండ్లు వివిధ రకాల సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్, వసంత్ కుమార్, భగవాన్ రాజ్, పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక లక్ష్మినగర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ జెండా ఎగువేసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు దాసరి విజయ్‌కుమార్, దుర్గ ప్రసాద్, కాల్వ లింగస్వామి, దొంతుల లింగం, బొమ్మక రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అరుణ్‌పటేల్

సుల్తానాబాద్: జిల్లా బీసీసంక్షేమ సంఘం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణానికి చెందిన గాజుల అరుణ్ పటేల్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో రఘువీర ప్రసాద్, సబ్బు సతీశ్, నోముల శ్రీధర్, గుండేటి రాజేశం, కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేశ్

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాలనీకి చెందిన సాంబారి రాజేశ్ ను నియమించినట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండేటి ప్రభాకర్, దేవనపల్లి చక్రపాణి లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని రాజేశ్ తెలిపారు.

విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా సంపత్ చారి

సుల్తానాబాద్ రూరల్: గర్రెపల్లి గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా గర్రెపల్లి సంపత్‌చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా సంపత్‌చారి, ఉపాధ్యక్షుడిగా నర్సింహచారి, ప్రధానకార్యదర్శిగా రాజమచారి, పలువురుని నున్నుకున్నారు.

బీఆర్‌ఎస్‌లో మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేరిక

ధర్మారం: మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మగాని సత్తయ్యగౌడ్ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎంపీటీసీ దాడి సదయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో దొంగతుర్తి ఇన్‌చార్జి సర్పంచు ముత్యాల చంద్రశేఖర్, నాయకులు బాలసాని లింగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

సుల్తానాబాద్ : సామాజిక ఉద్యమకారుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు తెలిపారు . ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో సామాజిక ఉద్యమకారుల జయంతుల, వర్ధంతుల సందర్భంగా సామాజిక న్యాయవారోత్సవాలు నిర్వహించాలని సీఐటీయూ నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పెద్దపల్లిలో సదస్సు నిర్వహిస్తున్నామని, దీనికి కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి, కొమరయ్య, సహాయ కార్యదర్శి సీహెచ్ అరవింద్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా :
9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
మంథని : రాజేశ్ - 9676603963
పెద్దపల్లి : నరేశ్ - 8639544665
రామగుండం : సర్వర్ - 6281694028
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899